# ★ నిశిరాగం ★

ముదిలి మహేశ్వరరావు

శనివారం. మధ్యాహ్నం 12-30 గంటలు. మా కాలేజీ హాస్టల్ 15 వ నెంబర్ రూంలో, అలవాటు చొప్పున భోంచేసి 'కార్మికుల కార్యక్రమం, ట్యూన్ చేసి మామిత్రబృందం అంతా హస్కు ప్రారంభించేం.

'ఒరేయ్ మహేశ్, బెజవాడలో 'ఎల్విస్ ప్రిస్లీ' పిక్చరుందిరా' అన్నాడు శాస్త్రి చూస్తున్న పేపరు కిందపడేసి.

'ఆఁ' అన్నాం అంతా ఒకేసారి ఆ సినిమా రికార్డులు మేం అంతకు మునుపే విన్నాం. మాలో చాలామందికి ఇంగ్లీషు సినిమాల పిచ్చి. ప్రతిశనివారం, ఆదివారం చూడవలసిందే.

'బెజవాడ పోదామా?' అన్నాడు మధు.

'నీకేం, నిన్ననేగా M. O. వచ్చింది' అన్నాడు రెడ్డి.

వెంటనే మిగతావాళ్ళు కూడా అందుకున్నారు 'డబ్బుల్లేవురోయ్' అంటూ వాళ్ళ అరుపులతోటే 'పరీక్షలు ఇంకా ఇరవైరోజులే' అంటూ మూర్తి మూలిగాడు. ఎవ్వరికీ ఇది వినబడలేదు.

'స్టాప్. డబ్బుల్లేకపోయినా డేరింగుండాలిరా. ఆ మాత్రం డబ్బు కావాలంటే సంపాదించలేమా? కానీ...' జేమ్సు అన్నాడు.

'నేనుకూడా "రెడీ" అంటా' అన్నాడు శాస్త్రి.

రెడ్డికూడా, 'సరే నేనూ రెడీ, టిక్కెట్టు లేకుండా పోదాం' అన్నాడు.

అప్పటికి టైము 1-0 అయింది. 2-35 కి సామర్లకోటనుంచి మెయిలు ట్రైను వుంది. దాని కనక్షన్ 1-30 కి. హడావుడిగా అంతాలేచి ఎవరి రూమ్సుకి వాళ్ళంవెళ్ళి, మొహం కడుక్కొని, మా దగ్గర వున్న డబ్బులు సేకరించి బయల్దేరాం. మధు, సత్యం ఇద్దరు రెండు ఎయిర్ బేగ్స్‌లో, టవల్స్ మూడు, దుప్పటి, టెర్లిన్ స్లేక్స్ వేసి పట్టుకున్నాము.

ఈ మా హడావుడికి మిగతా వాళ్ళంతా- పరీక్షలకు ప్రిపేరవుతున్న వాళ్ళంతా బయటికి వచ్చేరు. వాళ్ళు మా ప్రోగ్రాం విని నవ్వుకున్నారు.

రోడ్డుమీదనుంచి స్టేషన్‌కి ఒక్కఅడుగు కూడా ముందుకు పడలేదు మాకు. సగం మందికి ఏదో భయం మనస్సులోవుంది. ఆ సమయానికి రోడ్డుమీద రిక్షాలు కూడా లేవు. టైముకూడా దాటిపోతోంది

'అరె టైమయి పోయిందిరా?' అన్నాడు మూర్తి.

సరే ఏం చేస్తాం! అంతా మళ్ళీ రూమ్సుకి వచ్చేశాం. ఇక చూడండి మిగతా హాస్టలర్స్ మాటలు. మమ్మల్ని, మా అట్టహాసాన్ని ఏకి పీకి వదిలిపెట్టారు. వాళ్ళ అన్న మాటలు వ్రాయాలంటే, ఈ కాయితాలన్నీ చాలవు సరికదా, చేతులు ముందుకు సాగవు.

చివరికి జేమ్సు అన్నాడు- 'మెయిలు టైం అయిపోయింది. రాత్రి బండికి పోతాం. తప్పితే రేణిగుంట పాసింజర్‌కి.'

'అదీ చూస్తాం' అన్నారు వాళ్ళు.

కానీ ఒక సాంబశివరావు మాత్రం 'ఒకరి మాటలు కాదుగాని, ఏభైరూపాయిలు పందెంరా, మీరు వెళ్ళలేరు' అన్నాడు

'వెళ్తాం' అంటూ ఆనందానికి మధు ఒప్పుకున్నాడు.

ఏమయితే నేం. బెజవాడ వెళ్ళిపోవాలని గట్టిగ నిశ్చయించుకున్నాం. అప్పటికి మాలో పిరికితనం గుండెల్లో దాచుకోలేనివాడు బయటికి వొచ్చేశాడు.

'నేను టిక్కెట్టు కొనుక్కుంటా' అన్నాడు యోగీందర్.

'మాకూ ఇది ఒకందుకు మంచిదే' అని తోచింది. చివరకి రాత్రిబండి తప్పించేసినా, తెల్లవారుఝామున 5 గంటలకల్లా, కొంతమంది వచ్చి మమ్మల్ని స్టేషన్‌వరకు తీసుకొచ్చి ట్రైనులో కూచోపెట్టి మరీ వెళ్ళారు.

ట్రైనులో కూచోని సఫరు ప్రారంభించేం మూర్తి, సత్యం, మధు యోగీందర్ ఒక పెట్టెలోనూ, జేమ్సు శాస్త్రి, రెడ్డి, నేనూ ఇంకో పెట్టెలోనూ ఎక్కాం.

ఇక నాకు టికెట్ భయం పట్టుకుంది. యోగీందర్ వాళ్ళసంగతి తెలియదుగాని, మేం నలుగురు మాత్రం ఆ పెట్టె నాలుగు తలుపుల దగ్గర నిలబడ్డాం. రాజమండ్రి చేరేటప్పటికి ఉదయం 7-30 అయింది. కాఫీ తాగి, స్టేషన్‌లో పచార్లు సాగించి బండి కదిలే వేళకు మెల్లగా కంపార్టుమెంటు చేరాం. అప్పుడే శాస్త్రి T. C. మా పక్క పెట్టెలోకి రావటం గమనించాడు.

మాకు కొంచెం ధైర్యం సడలింది. ఇహ స్టేషన్‌లోనూ బండి ఆగగానే మేం దిగిపోయే వాళ్ళం. టి. సి. చెక్ చేసుకుంటూ మరో పెట్టెలోకి వెళ్ళేవాడు. కానీ రెండు మూడు స్టేషన్లు దాటింతర్వాత నిడదవోలులో మా సంగతి పసిగట్టినట్టున్నాడు మమ్మల్ని అనుమానంగా చూడసాగాడు. కానీ మేం మాత్రం అతడికి అందలేదు. ఈ విధంగా టి. సి. తో దొంగాట చాలాసేపు ఆడినా చివరికి దొరికిపోయే పరిస్థితి వచ్చేసింది. ఇహ లాభంలేదనుకొని గన్నవరం దగ్గర మేం నలుగురం ట్రైలు నుండి గెంతేసి, అలా పొలాలవెంబడి పోయి రోడ్డు చేరుకున్నాం. అప్పటికి నా గుండె దడతగ్గింది- మోకాళ్లు గీరుకుపోయినా

'కానీ జేమ్సు వాళ్ళుకూడా గెంతేసి వచ్చేస్తే ఎంత బాగుండేదిరా? వాళ్ళపని ఏమవుతుందో ఏమో?' అంటూ డైలాగ్సు వదుల్తున్నాడు.

మెల్లగా మేం రోడ్డుమీదనుంచి తిన్నగా పోయి అలా గన్నవరం బస్‌స్టాండ్ చేరుకున్నాం.

జేమ్సు కళ్ళకి ఏది అగుపించిందో గాని అట్టే మంత్రం వేసినట్టు ఆగిపోయాడు. ఏమిటో అని మేమూ అదే కోణంలో మా దృష్టిని ప్రసరిస్తే, ఓ బస్సు. బస్సుముందు విపరీతమైన జనం. ఆ జనం ముందు చుక్కల్లో చంద్రుడిలా వెలిగిపోతూ, ఫుట్‌బోర్డుమీద నిలబడి టిక్కెట్లు ఇస్తూ ప్రయాణీకులను ఎక్కిస్తున్న కండక్టరు అందరికన్నా ఓ అతి అందమైన... అమ్మాయి! పంజాబీ డ్రెస్ వేసుకుంది. బెంగాలీ అమ్మాయిల కున్నంత అందముంది. ఆ అమ్మాయిని టికెట్‌కోసం ప్రయత్నిస్తూ నిలబడడం కంటబడింది 'ఓహో' అనుకున్నాం మేం.

ఇంతలో మెల్లగా జేమ్సు దగ్గరకు వెళ్ళాడు.

'ఏమండీ టిక్కెట్లు తీసుకోవాలా మీరు?' అంటూ అడిగాడు. లత ఆ అమ్మాయి పేరు. లతతోబాటు ఇంకో ఆవిడా, ఆరేళ్ళపిల్లాడు కూడా వున్నారు.

మొదట లత సందేహించినట్లే కనిపించింది కాని తరువాత చిరునవ్వుతో మూడు టిక్కెట్లు 'బెజవాడకు' అని అయిదురూపాయిలనోటు అందించింది.

అంతే జేమ్సు ఎంతో సాహసంతో గుంపులోపలికి అభిమన్యుడిలా జొరబడి, జనాన్ని ఛేదించుకుంటూ పోతున్నాడు. లేదా పోబోయేడు. అరె, సైరాబాను పిక్చర్సుకూడా ఇంత ధైర్యంతో బట్టల్ని, దేహాన్ని జనసమూహం కర్మని వదిలిపెట్టి, టిక్కెట్టు తియ్యడే (అఫ్‌కోర్సు బ్లాకులో రెండున్నర రూపాయిలకి కొంటాడనుకోండి) ఏమిటిది అనుకుంటూ, ఆ స్త్రీ నేనూ ఆశ్చర్యపోతుండగా, రెడ్డి కళ్ళజోడు శుభ్రం తుడిచిపెట్టుకొని, లత అందాన్ని ఆస్వాదిస్తూ, మేను మరిచాడు.

ఇంతలోకే జేమ్సు విచారంగా తిరిగొచ్చేసాడు. వాడికిటిక్కెట్లు దొరకలేదు.

'సారీ' అన్నాడు లతతో

'నెవర్ మైండ్' అందామె.

మేంకూడా అక్కడికి చేరాం. రెండో బస్సుకోసం వెయిట్ చేస్తూ నిలబడ్డాం.

జేమ్సు మెల్లగా సంభాషణ ప్రారంభించాడు లత చాలా ఫ్రీగా మాట్లాడింది. ఎక్కువగా ఆమె మాట్లాడి ఎన్నో విషయాలు చెప్పింది. తనకి తెలుగు ఇంగ్లీషు, హిందీ వచ్చునని చెప్పింది.

'మీరు బెజవాడలో చదువుకుంటున్నారా?'

'లేదు. బి. ఏ. ప్యాసయి వుద్యోగంకోసం ట్రై చేస్తున్నా'

'మరి బెజవాడ వెళ్తున్నారు...'

'బెజవాడలో మా అమ్మ వుంది మా అక్కయ్యని తీసుకువెళ్ళడానికి వచ్చా'

వాళ్ళ అక్కయ్యమాత్రం ఏమీ మాట్లాడటంలేదు కాస్సేపు వాళ్ళచెల్లెలువేపు చూసి వూరుకుంది.

'మరి మీరు ' అంటూ అడిగింది.

ఇక మావాడు మాసంగతి అంతా విన్‌వాణ్ణి చేసి వాగేశాడు. లత వాడు చెప్పిందంతా వింటూ, మధ్యే మధ్యే చిన్న చిరునవ్వులు విసిరింది.

సెకెండుబస్సు వచ్చింది మేం అంతా ఎక్కాం. బస్సులోకూడా జేమ్సు లతని ఏదో మిషతో మాట్లాడించాడు. ఈసారి రెడ్డికూడా మధ్యలో పాల్గొన్నాడు. బస్సులో మరి కొంతమంది యువతులు వీళ్ళవేపు సినిమా చూసినట్టు రెప్పవేయకుండా చూస్తున్నారు. జేమ్సు చిన్నప్పట్నించి అమ్మాయిలతో తిరిగి మసిలినవాడు ఫరవాలేదు. అమ్మాయిలవేపు చూడడానికే ఇబ్బంది పడిపోయే రెడ్డి మాట్లాడటమే మా ఇద్దరి ఆశ్చర్యమూనూ.

అయితే అంతకన్న వింతగా మేం ఇద్దరం ఆశ్చర్యపోయాం. ఎప్పుడంటే బస్సు దిగిన తర్వాత జేమ్సు, రెడ్డి ఆ ఆడవాళ్ళని గవర్నర్‌పేట సెంటర్‌వరకూ దిగబెట్టి సిటీబస్‌లో ఎక్కించి, తిరిగి మమ్మల్ని కలుసుకొని రెడ్డి చెప్పిన మాటలకి— 'ఒరె, లతకి నా ఎడ్రస్ ఇచ్చానురా. లెటర్ రాస్తానంది'

'ఆఁ' అనుకున్నా నమ్మలేదు. తిన్నగా భోంచేసి లీలామహల్ చేరేటప్పటికి మిగతా నలుగురూ అక్కడ వున్నారు వాళ్ళు మమ్మల్ని చూడగానే భోరుమన్నారు. కాస్సేపు కోపగించుకున్నారు చివరకి వాళ్ళు చెప్పిందేమిటంటే టి. సి వాళ్ళను పట్టుకోగా ఇరవై రూపాయలు వదిలించుకొని వచ్చారట.

తర్వాత అంత మాట్నీ చూసాం. పిక్చర్ బావుంది. ఎందుకు బావుండదూ, అంత శ్రమపడి వచ్చి చూస్తేను.

ఆ రాత్రి మరో సినిమాచూసి, హోటల్ వరండాలో విశ్రమించి, తెల్లారింతర్వాత, తిరిగి ట్రైన్ ఎక్కాం. ఈసారి అందరం టిక్కట్లు కొన్నాం.

హాస్టలుకి రాగానే మాకు ఘనస్వాగతం లభించింది.

ఏమయితే నేం సరదాగా అనుకున్న ప్రయాణం సరదాగా గడిచినా, దాని ఫలితం వెంటనే కనిపించింది నాతోపాటే రెడ్డికూడా మాక్సిపరీక్షలకి విత్‌డ్రా అవవలసి వచ్చింది. అయితే అంతకన్న ముఖ్యమైన సంగతి రెడ్డికి లత లెటర్ వ్రాసింది.

రంగుకవరు, కవరుమీద్ద పువ్వులు, పైన 'Forget Me Not'. అలా వచ్చిన కవరులో రెండు ఎర్రరంగు కాగితాలమీద ముచ్చటగా 'డియర్ రెడ్డీ' అంటూ ప్రారంభించివున్న ఓ వుత్తరంవుంది. ఈ సంగతి రెడ్డి మాకెవరకీ ముందు చెప్పలేదు.

ఈరోజు మిగతా వాళ్ళంతా ఉదయం 8 గంటలకే పరీక్షకి వెళ్ళిపోయారు. రెడ్డి నాకా వుత్తరాన్ని అప్పుడు చూపించాడు. నేను అప్పుడప్పుడు కథలు వ్రాస్తుంటా. అంచేత నాచేత జవాబు వ్రాయించి పోస్టు చేయాలని వాడి వుద్దేశం

వుత్తరం తీసుకొని చదివిచూశా. అందులో లత బెజవాడ చేరుకున్న సంగతి, ఆమె స్నేహితురాండ్రకు మా సంగతి చెప్పినట్టు రాస్తూ, మా చదువుసంగతి, జేమ్సు సంగతి తెలుప వలిసిందంటూ కోరి 'మీ లత' అంటూ

(తరువాయి 17 వ పేజీ)

ముగించింది. ఎడ్రస్ కూడా ఇచ్చింది. వాక్య రచన ఇంపుగా వుంది. రచయిత్రి లేక, ఇటువంటి ఉత్తరాలు వ్రాయడంలో స్పెషలిస్ట్ అయివుండాలని అనిపించింది నాకు. కాని రెడ్డికి మాత్రం మా హడావుడిగా వుంది.

'ఒరే మహేశ్, రిప్లైమాత్రం ఏ మాత్రం డల్ గా వుండకూడదు. కవిత్వం పొంగాలి' అన్నాడు.

'లత వ్రాసినట్టుగానే సువ్వురాయి. అడిగిన సంగతులకి జవాబు వ్రాయి. అదేలా వుంటుంది' అన్నా.

'ఛ. అది కాదురా ఇందులో అందరి గొడవా వుండకూడదు. నా సంగతి వుండాలి' అన్నాడు.

'ఆలోచిద్దాంలే' అన్నా.

ఆ రోజు సాయంత్రం రెడ్డి నన్ను పిక్చరుకి తీసుకెళ్ళాడు.

ఇక ఆ రాత్రి నాకు ఉత్తరం వ్రాయక తప్పలేదు. అందులో ఆమెను మరచిపోవడం కష్టమని, వుత్తరం చదువుతూంటే మాట్లాడుతున్నట్టుందని, ఆమెతో స్నేహం కుదరడం చాలా అదృష్టమని ఇలా ఎంతో గేస్ కొట్టి, చివరగ 'జవాబు కోసం తహతహలాడే మీ రెడ్డి' అంటూ ముగించి, 'చూసుకోరా బ్రదర్' అని రెడ్డికి ఇచ్చేసా.

'జస్ట్ రా. రిప్లైరాగానే పిక్చరు పార్టీ' అంటూ గబగబమని కాపీ చేయడం ప్రారంభించాడు.

ఆ లెటరు పోస్టు చేసింతర్వాత రెడ్డితోపాటే నేనూ జవాబుకోసం ఎదురు చూడసాగాను. ఇరవైరోజుల తర్వాత వచ్చింది. గబగబ కవరు చింపి చదివాం.

'డియర్ రెడ్డీ'

మీరు రాసిన ఉత్తరం చూసి చాలా ఆనందపడ్డాను. మీరు నా జవాబుకోసం ఎదురు చూస్తుంటారని నాకు తెలుసు. కాని ఏంచేయను చెప్పండి? హైదరాబాదునుంచి నిన్ననేవచ్చి మీ వుత్తరం చూశా. అందుకని ఆలస్యం. కోపగించుకోరుగా.

నిన్ననే మా ఫ్రెండ్ సుజాత ఇంటికొచ్చింది దానికి మీసంగతి చెప్పాను. ఉత్తరం కూడా చూసేసింది. అంతా చదివి, పక పకమంటూ నవ్వి 'భలేవాడే మీవమ్మా' అంది అసలుదానికి మీ సంగతి చెప్పకుండా వుండ సింది. మొదట్లో నేనే చెప్పినపుడు 'షమ్మీకపూర్ లా వుంటాడేమో' అనేసింది. వర్రీ పోకిరీది.

అసలు మీరు రాసినట్టు వుత్తరం ఇంకెవరయినా వ్రాస్తే వాళ్ళభరతం పట్టేదాన్ని. ఇటువంటివంటే నాకు కోపం. అంతా నన్ను పెంకెపిల్ల అంటారు అక్కయ్య మరీని—'చిన్నదానివని వూరుకుంటూ ముద్దుచేస్తే అల్లరిఅమ్మాయిగా తయారవుతున్నావ్' అంటూవుంటుంది ప్రతిరోజూ, కానీ ఎందుకో మిమ్మల్ని చూడగానే మీ విషయంలోమాత్రం మంచిదానిగ అనిపించుకోవాలని ప్రయత్నిస్తున్నా...ఏమిటో అతిగా వ్రాసేస్తున్నా. ఏమీ అనుకోవద్దు.

మీకు ఉత్తరం రాద్దాం అనేటప్పటికల్లా, ఎన్నో ఆలోచనలు సంగతులు మనసులోకి వస్తాయి. కాని కలంపెట్టేటప్పటికి ఒకటే బయటికి రాదు. నిజం.

మీరు మాత్రం పెద్ద పెద్ద ఉత్తరాలు రాయండేం? మరిచిపోతారా ఏం?

'మీ లత'

ఇది చదవగానే ఆకాశంలోకి ఎగిరిపోయాడు రెడ్డి. ఆ సాయంకాలం నాతోపాటే హాలులోవున్నా, నాకు తెరమీద ఎన్. టి. ఆర్. జమున అగుపిస్తుంటే, వాడికి లత, లత పక్కనే వాడి స్వంతదేహమే మేకప్పులో అగుపించింది.

మర్నాడు లేచేటప్పటికి వాడికి రాత్రంతా నిద్రపట్టలేదన్న విషయం నాకు తెలిసిపోయింది. బ్రష్ అన్నా చేసుకోకుండా నా రూంకొచ్చాడు.

మెల్లగా 'లత నన్ను ప్రేమిస్తున్నదంటావా?' అడిగాడు.

నాకు ఆలోచన పట్టుకుంది. లత మా వాడ్ని ప్రేమిస్తుందా? లవ్ ఎట్ ఫస్టుసైట్ సంభవమా? అనిపించినా, 5 అడుగుల 7 అంగుళాల పొడవు, 170 పౌండ్ల బరువు, విశాలమైన ఛాతీ, ఓ మాదిరి తెల్ల కాంప్లెక్షన్ — అసలు మా వాడికి ఏం తక్కువ? పైగా ఓ కళ్ళజోడు ఎక్కువ (గాలా తక్కువ పవర్ దిలెండి) లత వాడ్ని ప్రేమించడానికే ఎక్కువ ఛాన్సులున్నాయి.

అయినా ఎందుకయినా మంచిదని 'రెండు మూడు వుత్తరాలు నడవనీరా. స్పష్టంగా తెలిసిపోతుంది' అన్నా.

కాని వాడిది వినలేదు. ఆ రాత్రే బెజవాడ ట్రైన్ ఎక్కేశాడు. వెళుతూ, తాను లతని కలుసుకొని, రెండురోజులపాటు షికారు కొట్టి, వాళ్ళవూరు పోతానన్నాడు. వ్యవహారాన్ని బట్టి పెళ్లికూడా జరగొచ్చుఅన్నాడు.

ఆ మర్నాడు మా మిత్రబృందం అంతా సమావేశం అయ్యాం. ఆ నాటికి పరీక్షలన్నీ అయిపోయేయి. వాళ్లకి నేను రెడ్డిసంగతి చెప్పనక్కరలేకుండా తెలిసిపోయింది. శాస్త్రి ఓ రోజు లత మొదట వుత్తరాన్ని రెడ్డి పెట్టెలోంచి దొంగతనంగా తీసి చదివాడట.

'అగికాదురా వీడు నిజంగా లతని పెళ్ళి చేసుకుంటాడంటావా?' సందేహం వెలిబుచ్చాడు మూర్తి.

'అసలు లత వాడ్ని చేసుకుంటుందా అని అడుగు. వీడి ఆకారం, భూతద్దంలాంటి కళ్ళజోడు చూస్తే ఆడదన్నది పారిపోదూ' అన్నాడు జేమ్సు. వాడికి రెడ్డిమీద తగని కోపంగా వుంది. అయినా వాడి మొహంలో రెడ్డీ లతా, నవరంగ్ టాకీస్ లోనో, ఏ లాడ్జింగ్ లోనే వున్నట్టు అగుపిస్తోంది.

'బి. ఎ. ప్యాసయింది. పైగా అంత అందగత్తెకదా. మనవాడికంటె మంచివాడే దొరికడా'– సత్యం అనుమానం

'ఇంజనీరుకంటె మంచివాడేంటోయ్'— యోగీందర్ ఫస్ట్ ఇయర్ స్టూడెంట్.

ప్రాక్టికల్సుకు వుండవలసిన నల్లైరోజులోనూ పై సంభాషణలు అనేకసార్లు జరిగాయి టాపిక్ ఒక్కటే.

ఏది ఏలవున్నా రెడ్డి స్మరించి శుభలేఖలు వచ్చాయి, పెళ్ళి లతతో కాదు. వాళ్ళ మామయ్య కూతురితో. అంతా నవ్వుకున్నాం.

నాకు మాత్రం ఏమిటోలా అనిపించింది మన్నాళ్ళకే ఉత్తరం వచ్చింది, 'డియర్ మహేష్.

మన స్నేహితులతో పెళ్ళికొచ్చేయ్ ఓర్మిళ ఓ మాదిరిగ వుంటుంది. 20,000 రూపాయిలు కట్నం — రెడ్డి'

నాకు గాలా అనుమానాలొచ్చాయి. రెడ్డి బెజవాడలో లతను కలుసుకున్నాడా లేదా? హఠాత్తుగ పెళ్ళి ఏర్పాటు చేసుకున్నాడేంటి?

అవి తీరనివిగానే వుండిపోయాయి. ఎందుచేతనంటే రెడ్డి పెళ్లికి నేను వెళ్ళలేక పోయాను. గ్రీటింగ్స్ పంపించాను. అంతే లత విషయం మాత్రం, కలం స్నేహితులమల్లె హాబీ పెంచుకొని సరదాగా రెడ్డిని ఎంటర్టెయిన్ చేసి ఏడిపించదని సరిపెట్టుకున్నాను.

కానీ మధుదగ్గరకు ఓసారి వెళ్లాల్సొచ్చింది. హైదరాబాద్లో పనిజేస్తున్నాడు. వాడి డ్రాయర్లో పచ్చరంగు కవరు, ఎర్రరంగు పువ్వుల్తో అగుపించింది. తీరా చూసేసరికి లత దగ్గర్నించి వచ్చిందే అది. సరే కలం స్నేహం అని నవ్వుకున్నా.

కానీ నా రచయిత స్నేహితుడొకడు ఈ కథంతా నే చెప్పగా విని ఇలా సూక్ష్మీకరించాడు—' చూడు బ్రదర్, పూర్వం 'కన్యా యతే రూపం' అనే తీరున అబ్బాయి గుణగణాలను, రూపురేఖలను బట్టి కన్య వరించేది. కానీ ఈ మధ్య చాలామంది ఆడపిల్లలు సినిమాలద్వార తెలివిమీరి పోయారు. అన్నిటికీ మూలం డబ్బు అనిగ్రహించేరు. అంచేత ఆ అమ్మాయి ఎవరో, ఏ ఒక్క ఇంజనీరయినా తగలడా అంటూ ప్రతీవాళ్లకూ గేలంవేసింది అంతే.'

( 8వ పేజి తరువాయి)

ర్యములు చేయబడగలవని ఈపరిషద్ తెలియజేయుటకు సంతోసించుచున్నది తిథి వారములు తరువాత ప్రకటింప బడగలవు! ప్రస్తుతము విశ్వావసు సంవత్సర మాఘమాసము గుర్తించు కొనవలసినదిగా ప్రార్థన.

మరియొక విశేషము! ఈసమయములోనే దేశం నలుమూలల నుండి విచ్చేయు పండిత ప్రకాండులలో ఒక విద్వత్ గోష్ఠి జరుగుతుంది. ఆ గోష్ఠికి షుమారు 500 మంది పండితులు పాల్గొని, వివిధ సాంప్రదాయాలకు చెందిన యావన్మంది హిందూవులూ అనుసరించదగిన, ఆచారపద్ధతిని, ధార్మికసూత్రాలను రూపొందిచటం జరుగుతుంది;

ఈ పరిషద్లోనే భాగంగా వేదకాలంనుండి 1947 వరకు హిందువుల చరిత్రను, సంస్కృతిని కళ్లకుకట్టినట్టు చూపించే ఒక మహోత్తర ప్రదర్శనం ఏర్పాటుచేయబడుతుంది దానిలో వివిధ దేశాల తీర్థాలూ, వివిద శాస్త్రాలలో హిందువులు సాధించిన విజయాలు చూపించబడుతాయి! ఈప్రదర్శనలో ఒకవిభాగాన్ని ప్రారంభించటానికి శ్రీ నేపాల్ రాజా శ్రీ మహేంద్ర రావటానికి అంగీకరించారు!

ఈ పరిషద్కు వివిధ పీఠములకు చెందిన శంకరాచార్యులు వారు; మఠాధిపతులు సాధువులు; తత్వవేత్తలూ, నాయకులూ చేదోడువాదోడుగా వున్నారు!

"విశ్వ హిందూ పరిషత్తు" పూర్తిగా, రాజకీయాలతో ఎట్టి ప్రమేయములేని సంస్థ! మనము దేవాలయానికి ప్రవేశించేముందు మన చెప్పులను బయట విడచి, మనం లోనికి వెళ్ళవలసి వుంటుంది! అలే మనం మన రాజకీయ చిహ్నాలను మన చెప్పు జతలతోబాటు బయటవిడచి యీ 'పరిషత్' లో ప్రవేశిస్తాము! అన్నివిధముల్లైన ప్రాంతీయ, రాజకీయ, భాషా, సాంప్రదాయ, పక్షాభిమానాల కతీతంగా వ్యవహరిస్తాము!

సభ్యత్వ అభ్యర్థన ప్రత్రాలను పూర్తిచేసి. ఆ పత్రమును, రూపాయి మొదలుగాగల, మీకు అందుబాటులోగల సభ్యత్వ రుసుమును స్థానిక శాఖవారికి అందజేయవచ్చును. లేదా బొంబాయికి పంపవచ్చును. సొమ్ము అందిన తర్వాత కేంద్రపు రశీదు అందుతుంది!

పై విధంగా ఇతోధిక సంఖ్యలో హిందువులందరూ యీపరిషత్ లో సభ్యులుగా జేరి యీసంస్థను బలపరచుట ద్వారా మనలను మనం బలపరచుకొందాం!

ఆంధ్రాస్థాన కవి మధ్య శ్రీ కాశీ కృష్ణాచార్యకవి.

'శ్రీ చామరాజది మహాప్రభూణాం
ఆప్తే ప్రభాత్యన్నభూ ధీ బలానాం
బుద్ధి ప్రభావేన చ విశ్వ సంసత్
వర్ధస్వ సావర్థ్య శాఖలాస్ నః

అని యాశీర్వదించిన విధంగా మన విశ్వహిందూ పరిషత్ మన సహాయసహకారముల ద్వారా మన సంస్కృతీ, ధర్మాలను ప్రజ్వరిల్లజేయుగాక!

యేతద్దేశ ప్రసూతస్య సకాసాదగ్ర
జన్మనాః !
సంస్వం చరిత్రన్ శిక్షేరన్ పృథి
వ్యాంసర్వమానవాః ॥

అనునార్యోక్తి ప్రకారం మనహిందూజనని మరల విశ్వ గురుత్వము వహించుగాత!